## 10

## విజయవంతమైన మీ వివాహానికి ...

# అత్తమామల వలన వచ్చు సమస్యలను పరిష్కరించుకొనుడి

విభిన్న సంస్కృతులలో అత్తమామలు అనేవారు వ్యత్యాసముగా చూడబడతారు. అమెరికాలో అనేక హాస్య సన్నివేశాలలో అత్తమామలు ప్రత్యేకముగా అత్తలు ముఖ్యమైనవారుగా ఉంటారు. ఏదిఏమైనప్పటికి క్రొత్తగా పెళ్ళైన వారి జీవితాలలో అత్తమామలు ప్రవేశమనేది అంత హాస్యపూరితమైన విషయము కాదు. అత్తమామలు సూత్రముగా పెళ్ళైనవారిపై ఆధిపత్యము చూపాలని అమ్మాయినో లేదా పెడ్లి కుమార్తెనో పరిహాసము చేసినను లేదా విమర్శించినను వివాహములో సమస్యలు తలెత్తును. క్రొత్తగా పెళ్ళైన వారి ఏకాంతమును గూర్చి ఆమె ఏమి చేయాలో అంగీకరించకుండినట్టయితే పరిస్థితి చాలా ఇబ్బందికరముగా మరియు తీవ్రముగా మారును.

అత్తమామలు నూతనముగా వివాహము చేసుకొన్న వారి జీవితాలలోకి తొంగిచూడకపోయిననూ, ఆ జంట మధ్యగల విభేదాల్లో వారు మూలమగుదురు. ఉదాహరణకు, ఎవరి తల్లిదండ్రులతో సెలవులు గడపాలనో, క్రొత్తగా ఏర్పడిన కుటుంబములో ఏ కుటుంబము అనగా అబ్బాయి తరుపున కుటుంబము లేదా అమ్మాయి తరుపున కుటుంబము యొక్క ఆ భారములను పాటించాలి? అనే అంశాలపై భేదాభిప్రాయాలు రావచ్చు. ఈ విధమైన ప్రశ్నలు వారిపై గల ఒత్తిడికి మూలం.

మీరు వివాహము చేసుకొన్న తరువాత భార్యభర్తలు ఒకరికొకరు కాక మీరు దాదాపు అత్తమామలనే ఒక నూతన సముదాయమును పొందుదురు.[1] మీరూ, మీ భాగస్వామీ ఆత్మీయమైన బోధతో కూడిన విధానములో మీ అత్తమామలతో సహవాసము కలిగి మెలుగుటకు నేర్చుకొనకపోతే వారు మీ వైవాహిక జీవితముపై కొంత ఒత్తిడిని తేగలరు. మీ అత్తమామల గూర్చి నీవేమి చేయుదవు?

### మీ అత్తమామల పట్ల అనుకూలమైన వైఖరిని వృద్ధిచేసుకొనుము

మొదటిగా, మీరు మీ అత్తమామల పట్ల అనుకూలమైన వైఖరిని వృద్ధిచేసుకొనవలసిన వారైయున్నారు. అమెరికా సంస్కృతిలో అత్తమామలు ప్రత్యేకముగా అత్తలు ప్రతికూలమైన దృష్టితో చూడబడతారు. ఏది ఏమైనప్పటికి అత్తమామలకి నూతన జంటకి మధ్య వచ్చు వివాధములు అనివార్యములు అని అనుకొనుటకు గల కారణమేమియు లేదు. అత్తమామలతో అనుకూలమైన సంబంధాన్ని గూర్చి బైబిల్ కనీసము రెండు ఉదాహరణలను అందించుచున్నది. నయోమి మరియు ఆమె కోడలు రూతుల అంధమైన కథ.[2] అలాగే మోషే మరియు ఆయన మామ యిత్రో మధ్యగల సంబంధమును గూర్చిన కథ.[3] ఆరంభములోనే మీ భాగస్వామి యొక్క కుటుంబముతో అనుకూలమైన మంచి సంబంధ బాంధవ్యమును కలిగియుండుటయే

అత్త మామలతో సమస్యలు తలెత్తక ముందే వాటిని అరికట్టు విధానమైయుంది.

అత్తమామల పట్ల ఎలా ప్రతికూలమైన వైఖరిని ఏర్పరుచుకొన వచ్చునో? తెలుపుటకు ఈ క్రింద కొన్ని సూచనలు సలహాలు ఇవ్వబడినాయి:

(1) *మీ భాగస్వామి ఆమె లేదా అతని యొక్క తలిదండ్రులను ప్రేమించుచున్నదని తెలియజేయుట.* మీరు ప్రేమించిన వారికి ప్రియమైన మరియు అత్యంత ప్రాముఖ్యమైన వారిని ప్రేమించుటను నేర్చుకొనుడి! భార్యభర్తలు ఇరువురును పాటించవలసిన మంచి సూత్రమేదనగా, "*ఎన్నడూ నీతో సహజీవనం చేసే వారి యొక్క కుటుంబాన్ని హేళన చేయకండి*" బహుశ నీవు మీ అత్తమామలను హేళన చేస్తే మీ భాగస్వామి వారిని ఆమె/అతని తల్లిదండ్రులను అటువంటి హేళన నుండి కాపాడుకొనడానికి ప్రతిఘటించుటకు సిద్ధపడును.

(2) *మీ భాగస్వామి యొక్క తలిదండ్రులు మీ తల్లిదండ్రులని గుర్తించుకోండి.* మీ తలిదండ్రులు మీ సహజీవిని ఎలా ఆదరించబడాలనుకుంటారు? సమాధానమేదైనప్పటికి మీరు మీ భాగస్వామి పట్ల ఆ రీతిగానే వ్యవహరించాలని బంగారు నియమము సూచించుచున్నది.[4] మీరు మీ అత్తమామలను మంచిగా ఆదరించాలి. వేరొక మాటలలో చెప్పాలంటే, మీరు మీ భాగస్వామిని ప్రేమిస్తున్నారు కాబట్టి మీరు మీ తల్లిదండ్రులను ప్రేమిస్తున్నారు!

(3) *మీరు మీ భాగస్వామిని ఎలాగైతే ప్రేమించుచున్నావో అలాగే మీ అత్తమామలను ప్రేమించాలని గుర్తించుడి.*[5] మీరు ప్రేమించిన మీ భాగస్వామి యొక్క భౌతిక రూపము, స్వభావము, మరియు మానసిక సామర్థ్యము వారి యొద్దనుండి వచ్చినట్లుగా కనిపిస్తుంది. దీనికి అదనముగా వారు నీ భాగస్వామిని పెంచిన విధానమును బట్టి నీవు పెండ్లి చేసుకొన్న వ్యక్తిని కనుటలో వారు పూర్తి బాధ్యులైయున్నారు. కాబట్టి నీవు ప్రేమించిన మరియు అభిమానించిన వ్యక్తిని అంత దయగలిగిన వానిగా పెంచినందుకు నీవు నీ అత్తమామలకు తప్పక కృతజ్ఞుడవై యుండవలెను.

(4) *ఎందుకు ఇంటివారు, ప్రత్యేకముగా అత్తలు వారు చేసే విధముగా ఎందుకు ప్రవర్తించుచున్నారో అర్థము చేసుకొనుటకు ప్రయత్నము చేయవలెను.* మీ వివాహాన్ని మీ అత్తగారి దృష్టిలో చూడండి తరచూ తల్లులనేవారు తండ్రులకంటే కూడా తమ పిల్లలకు చాలా సన్నిహితముగా ఉంటారు. ఆమె యొక్క పిల్లలతో చాలా సన్నిహితముగా ఉంటారు. ఆమె యొక్క పిల్లలలో ఒకరు వివాహము చేసుకొనేటప్పుడు తల్లి అనేక భావోద్వేగాలకు గురి అవుతుంది. ఉదాహరణకు, ఒక యౌవ్వనస్థుడు వివాహము చేసుకొన్నప్పుడు అతనికి కాబోయే భార్య తన కుమారున్ని తనలా చూసుకుంటుందో లేదో అని తల్లి చింత చెందుతుంది. తన పిల్లలు పెద్దవారై వివాహము చేసుకొని గృహాన్ని విడిచి వెళ్తారు కాబట్టి అప్పుడు తన పిల్లల జీవితములో తన స్థానమేంటో తన గతియేమిటో అని తెలియకుండుటవలన భావోద్వేగానికి గురి అవుతుంది. తన కోడలు తన కొడుకు హృదయములో స్థాన్నాన్ని ఆక్రమిస్తుందని ఇక అతడు ఎన్నడును తనను ప్రేమించరని భయపడుతుంది. పెళ్ళైయితే కుటుంబాన్ని విడనాడతాడని ఆలోచిస్తుంది. ఒక కుమార్తెకు వివాహము జరుగుతుంటే, ఆమె (లేదా ఆమె భర్త) తన కుమార్తెను వివాహము చేసుకొనువాడు తన కుమార్తెకు తగిన వాడా కాదా అని సందేహపడుతుంది.

క్రొత్తగా వివాహమైనవారికి ప్రధాన కర్తవ్యము – వారి – భయమును, అపోహలను

సందేహాలను నివృత్తి చేయుట. ఉదాహరణకు ఇరువురి తలిదండ్రులను తాము ప్రేమించుచున్నామని మరియు వారిని విడిచి పెట్టమని వారికి నమ్మకము కలిగించాలి. వారు కూడ వారిని అర్థము చేసుకొని వారి ఎడల జాలి చూపాలి ఎందుకనగా, ఇంకొక 20 సంవత్సరాలు తరువాత తమ పిల్లలు పెద్దవారై వివాహము చేసుకొనేటప్పుడు వారు కూడ అవే భావాలను కలిగియుంటారు

(5) *వివాహము జరిగిన తరువాత నీవు ఇక మీదట కేవలము ఒకరికి భార్యవో, లేదా భర్తవో కాదు కానీ నీవు ఒక క్రొత్త కుటుంబము.*[6] మీరు ఇక మీదట కుటుంబములో ఒక భాగమగుదురు; మీరు ఆ కుటుంబములో 40 లేదా 50 సంవత్సరాలు మీరు కూడ భాగముగా ఉందురు.[7] ఈ కాలములో కుటుంబములో మీకున్న సంబంధమేమిటి? ఆచార యోగ్యమైన కారణములో చూస్తే మీ అత్తవారితో మరియు అందరితో కలిసి మెలిసి యుండుట మంచిది. 40 సంవత్సరాలు ఒత్తిడి, ఇబ్బంది పోరాటము కంటే 40 సంవత్సరాల సమాధానము మరియు ఐక్యతలే చాలా మేలైనవి మరియు కోరదగినవి.

## మీ తలిదండ్రులనుండి స్వతంత్రులుగా మీ కుటుంబాన్ని స్థాపించుకోండి

మీరు వివాహము చేసుకొన్నప్పుడు, మీరు పెద్దవారై మీ తలిదండ్రుల సహకారము లేకుండా మీ దైనందిక జీవితాన్ని సంభాషించుకొనగలరని తెలియజేయుచున్నారు. వివాహములో "పురుషుడు తన తల్లిని తండ్రిని విడిచి తన భార్యను హత్తుకొనునని" యేసు చెప్పాడు (మత్తయి 19:5). "మీ తల్లిదండ్రులను విడిచిపెట్టుట" అంటే మీరు మీ భాగస్వామి వారినుండి వేరై స్వేచ్ఛను ప్రకటించుకొనుట – సొంతగా మీ గృహాన్ని ఏర్పరుచుకొనుట. మీరు పెరిగి పెద్దవారైన తరువాత వారి గృహాలనుండి వేరవండి.

### స్వేచ్ఛ అంటే ఏమిటి

ప్రపంచములో అనేక చోట్ల స్వేచ్ఛను ఏర్పరుచుకొనుటయనగా మీ తలిదండ్రుల నుండి వేరుగా జీవించుట, క్రొత్త వివాహము చేసుకొని జంటగా మీరు ఒక వైపు తలిదండ్రుల జంటతో జీవించుటకు నిర్ణయించుకొన్నప్పటికిని మీరు ఇంకను మీ తలిదండ్రుల కుటుంబాలనుండి వేరుగా ఉండు ఓ స్వతంత్ర కుటుంబమే.

నూతనముగా ఏర్పడిన స్వతంత్ర కుటుంబము ఈ క్రింది అంశాలను తప్పక కలిగియుండాలి:

(1) *ఆర్థిక స్వాతంత్ర్యం.*[8] మీ ఆర్థిక స్వాతంత్ర్యానికి పూర్తిగా మీరే బాధ్యులు.

(2) స్వేచ్ఛా *చిత్తం విషయములో.* మీరు మీ సొంత నిర్ణయాలను చేయవలెను. మీ తల్లిదండ్రులు కోరుకొనే ప్రాధాన్యత గల విషయాలను మీరు బలవంతముగా చేయరాదు.

(3) *భావ స్వాతంత్ర్యము.* మీకు కావలసిన మానసిక బలము కొరకు మీరు మీ తల్లిదండ్రులపై కాక ఒకరిపై ఒకరు మాత్రమే ఆధారపడాలి.

(4) *భౌతిక స్వాతంత్ర్యము.* పరిస్థితులను బట్టి మీరు మీ తలిదండ్రులతో సమయాన్ని గడపటానికి మరియు దూరముగా నుండుటకు స్వేచ్ఛ కలిగినవారై యుండవలెను.

### స్వతంత్రము మిమ్మును ఏం చేయకుండా చేయును

నీవు వివాహము చేసుకొన్నప్పుడు నిజముగా మీరు మీ తలిదండ్రులను "విడిచినప్పుడు" మీరు కొన్నింటిని చేయకుందురు. ఉదాహరణకు, యౌవ్వనస్తురాలైన భార్యగా నీవు నీ భర్తతో విభేదించినప్పుడు నీవు ఏడ్చుకుంటూ ప్రతిసారి నీ తల్లి దగ్గరకు వెళ్ళవు. నీ భర్తకు విరుద్ధముగా నీ తండ్రితో పోల్చవు, భర్తగా నీవు నీ తల్లి నీ నూతన వధువుపై ఆధిపత్యమును కలిగియుండనివ్వకుందువు. ఇంకా నీ తల్లివలే నీ భార్య వంట చేయకపోయినా, లేదా నీ తల్లి వలే ఇంటిని శుభ్రముగా ఉంచకపోయిన నీవు నీ భార్యను విమర్శించవు. మీ తల్లివంట మరియు శుభ్రత నీవు విడిచిపెట్టిన గతములోని భాగములు. ఇప్పుడు ఆమె కాక నీ మంచి భార్యగా ఉండునట్లు ఆమెను ప్రోత్సహించుటయే నీ పని. ఆమె చేసేది మీ తల్లివలే చేసినను చేయకపోయినను ఆమె ఏమి చేసినను దానిలో ఆనందించుము.

### స్వతంత్రమనేది ఏమి సాధించును

మీరు మీ భాగస్వామి కలిసి ఒక మంచి క్రొత్తదైన స్వతంత్రతగల గృహాన్ని ఏర్పరుచుకొన్నారు. అనగా నీవు నీ భాగస్వామి కలిసి ఒక జంటగా ఏ కుటుంబము, ఆచారమును పాటించాలో నిర్ణయించుకుంటారు. మీ చిన్నతనములో మీరున్న కుటుంబము నుండి మీరు కొన్నింటిని దత్తత తీసుకొనవచ్చును; లేదా మీరు మీ సొంత ఆచారాలను అభివృద్ధి చేసుకొనవచ్చును. చివరికి మీ కుటుంబములో మీరు పెరిగిన కుటుంబము వాతావరణమునుండి అభివృద్ధిచేసుకొన్న మరియు మీకు మీరుగా సొంతగా ఏర్పరుచుకొన్న కొన్ని ఆచారాల కలయికతో కూడిన సాంప్రదాయములను మీ గృహమందు ఏర్పరుచుకొందురు.

### మీ యిరువర్గాల తల్లిదండ్రులకంటే మీ భాగస్వామికి ఎక్కువ ప్రాధాన్యత యిమ్ము

మీరు వివాహము చేసుకొన్నప్పుడు భార్యభర్తలిరువురు ఇరువురు మీ తల్లిదండ్రులను ప్రేమిస్తునే ఉంటారు. మరియు మీరు మీ భాగస్వామి యొక్క తల్లిదండ్రులను కూడ ప్రేమించవలెను. అంతే కాక మీరు మీ తల్లిదండ్రులకంటే కూడ ఎక్కువగా మీ సహజీవిని ప్రేమించాలి. నీ జీవితములో ప్రేమించటానికి ఒక సోపాన క్రమము కలిగియుండటంలో తప్పేమి లేదు.[9] మీరు మీ జీవితములో అనేకులను ప్రేమిస్తుంటారు. కానీ మీరు మీ సహజీవిని ప్రేమించినంతగా మరెవరిని ప్రేమించరాదు.

మీరు అందరికంటే చివరికి మీ తల్లిదండ్రులకంటే పైగా నీ భాగస్వామిని గనుక ప్రేమిస్తే మీ కుటుంబము పెద్దదైననూ వివాదములో తలెత్తినప్పుడు మీరు మీ భార్యవైపు ఉందురు. మీ భాగస్వామిని మీ తలిదండ్రులు విమర్శిస్తే నీవు వారితో చేరక మీరు మీ భాగస్వామి కొరకు నిలబడటానికి ఇష్టపడతారు. మీ తలిదండ్రులేమి చేయాలని కోరుకుంటున్నారో మరియు మీ భాగస్వామి ఏమి చేయాలని కోరుకుంటారో వారి మధ్య మీరు ఇరుకున పడి అటు ఇటు గుంజినట్లుగా భావిస్తే, మీరు మీ భాగస్వామి చెప్పినదే చేయుటకు మొగ్గు చూపెదరు. సామాన్యమైన పరిస్థితులలో[10] మీరు మీ తలిదండ్రులతో మరియు అలాగే మీ భాగస్వామితో సమయాన్ని గడపటానికి అటు ఇటు గుంజబడితే మీరు మీ భాగస్వామితోనే సమయాన్ని గడపటాన్ని ఎంచుకుంటారు.

## యిరువర్గాల వారి తలిదండ్రులను సరియైన విధముగా ఆదరించండి

ప్రతి ఒకరిని (చివరికి మీ అత్తమామలను కూడా) క్రైస్తవులుగా ఆదరించుట మీ మొదటి కర్తవ్యము. కాబట్టి ఇరువర్గాల వారి తలిదండ్రులతో మీరు ప్రేమ కలిగిన వారై దయతో, అందరిని గూర్చి ఆలోచించువారిగాను సహకారము చేయువారిగాను మరియు నిస్వార్థముగాను ఉండుటకు కష్టపడండి.[11] మీ అత్తమామలు నిన్ను ఇష్టపడుటలేదు – లేదా నీ యెడల సరిగా ప్రవర్తించుటలేదని అనుకొనిననూ చివరికి వారు నిన్ను శత్రువుగా చూసిననూ, మీరు క్రైస్తవుల ఆజ్ఞలను మరియు మాదిరిని పాటించాలి:

(1) "మీ శత్రువులను కూడ ప్రేమించమని" యేసు చెప్పాడు కాబట్టి (మత్తయి 5:44) వారిని ప్రేమించండి.

(2) క్రీస్తు నందు దేవుడు మిమ్ములను ప్రేమించినట్లు వారిని ప్రేమించండి (ఎఫెసీయులకు 5:32).

(3) కీడుకు ప్రతి కీడును చేయక మేలును చేయుచూ (రోమీయులకు 12:20, 21) వారికి మేలైనది చేయుము.

ఇరు వర్గాలవారి తల్లిదండ్రులను సరియైన రీతిలో ఆదరించుట వారికొరకు మేలైనది చేయుట,[12] ప్రత్యేకముగా వారి అవసరాలను అర్థము చేసుకొనుచూ వారి అవసరాలను తీర్చుటకు ప్రయత్నము చేయవలెను. ఉదాహరణకు, నీ భార్య యిప్పుడు నీకు మాత్రమే చెందినది మరియు ఆమెను ఎవరితోను పంచుకోరాదని ఒక భర్తగా నీవు ఆలోచించాలి; అయితే ఆమె తలిదండ్రులు ఆమెను అప్పుడప్పుడు కావాలనుకొంటారని ప్రేమను బట్టి మీరు కూడ తెలుసుకొందురు. కాబట్టి, సమయానుసారమును బట్టి నీవు నీ భార్యను తన తలిదండ్రులతో కూడ పంచుకొనవలసిన వాడవైయున్నావు.

నీవు తప్పక ఇరువర్గాల తలిదండ్రులను న్యాయమైన రీతిలో ఆదరించవలసినవాడవై యున్నావు. అనగా సాధ్యమైతే, నీవు నీ సమయాన్ని వారిపట్ల ఆసక్తిని మీ తల్లిదండ్రులు మరియు అత్తమామల మధ్య సమానముగా విభజించవలెను. మీరు, మీ భార్య ఏది న్యాయమో – ఎవరిని ఎప్పుడు దర్శించాలో అనే సమస్యలను కలిగియున్నప్పుడు ఎప్పుడు కూడా "వివాదములను పరిష్కరించుకొనుటను" గూర్చి ఇవ్వబడిన సలహాలు పాటించవలెను.

## పిల్లలు పెద్దవారైన తరువాత తమ తలిదండ్రులను సంరక్షించే బాధ్యతను కలిగియున్నారు

తలిదండ్రులు పెద్దవారైనప్పుడు లేదా తమను తాము సంరక్షించుకోలేని పరిస్థితిలో ఉంటే పిల్లలు వారిని సంరక్షించే బాధ్యతను కలిగియున్నారు అని బైబిల్ బోధించుచున్నది. తలిదండ్రులకు కావలసిన ఆర్థిక సహకారము అందించుచూ, "తల్లిదండ్రులను సన్మానించుదని" మత్తయి 15:1–9లో యేసు జ్ఞాపకము చేశాడు.[13] మీరు, మీ భార్య తలిదండ్రులలో ఒకరినో లేదా ఇద్దరినో సంరక్షించటానికి కావలసిన ఏర్పాట్లు చేయవలసిన సమయము రావచ్చు.

## ముగింపు

అత్తమామలను గూర్చి ఇతర ఆచార యోగ్యమైన ఆలోచనలు H. Norman Wright ద్వారా వ్రాయబడినాయి. వివాహము చేసుకోవాలనుకుంటున్న జంటలకు క్రింద "సంబంధాలను మెరుగుపరచుకొనడానికి కావలసిన ప్రత్యేక మెట్లను" గూర్చి సూచించాడు:

- మీ అత్తమామలతో మీకు గల సంబంధాన్ని అనుకూలముగా మరియు ఆశాపూర్ణమైన దృష్టితో చూడండి.
- మీకు కాబోయే భాగస్వామి యొక్క కుటుంబము గూర్చిన ముఖ్యత్వాన్ని మీ మధ్య సంబంధము ఏర్పడుటకు ముందే గుర్తించండి.
- మీ కుటుంబము యొక్క పూర్వస్థితి నుండి మీరు ఆచారాలను మీ నూతన కుటుంబములోనికి తీసుకోవాలనుకుంటున్నారో లేదో ఏ క్రొత్త ఆచారాలను స్థాపించాలని కోరుకుంటున్నారో బేరీజు వేసుకోండి.
- మీ తలిదండ్రుల మరియు మీ భాగస్వామి యొక్క తలిదండ్రులకు వారి జీవితములో ఈ సమయములో ఏ అవసరాలుంటాయే వాటిని పరిగణలోనికి తీసుకోండి.
- మీరు మీ స్నేహితుల కిచ్చు గౌరవమును మరియు ఆదరణతోనే మీకు కాబోయే అత్తమామలను ఆదరించుడి.
- మీ అత్తమామలు సలహాలు ఇచ్చునప్పుడు వారితో మీ స్నేహతులు సలహాలు ఇచ్చినట్లె వారి యెడల స్పందించండి.
- మీకు కాబోయే అత్తమామలలో మంచి అనుకూలమైన లక్షణాల కొరకు చూడండి.
- మీ అత్తమామలు మిమ్మును దర్శించినను (మీరు వారిని దర్శించినను) మీరు ఒకరునొకరు దర్శించుకొనుటకు కావలసినంతగానే దర్శించుకొనండి.
- మీరు వివాహము చేసుకొన్నప్పుడు వారి కుటుంబములో ఏర్పడిన మార్పునకు సర్దుకుపోయేంతవరకు వారికి సమయాన్ని ఇవ్వండి.
- మీకు కాబోయే అత్తమామలకు సలహాలు ఇవ్వాలనుకుంటే వారు అడిగేంత వరకు వేచి యుండుట మంచిది.
- మీరు మీ భేదాభిప్రాయాలను మరియు కాబోయే భాగస్వామి యొక్క లోపాలను మీ అత్తమామలతో చర్చించకండి.
- మీ ఆర్థిక పరిస్థితులను మీ కుటుంబములో పోల్చుట మరియు దానిని మాదిరిగా ఎత్తిపట్టుకొనుట చేయండి.[14]

మీరు వివాహము చేసుకొన్నప్పుడు మీరు మీ అత్తమామలతో ఏ రీతిగా సంబంధము కలిగి యుండవలెనో ఆలోచించేటప్పుడు ఏదో ఒక రోజు మీరు కూడ ఇంకొకరికి అత్తమామలుగా ఉన్నారు అన్న సంగతిని పరిగణలోనికి తీసుకొనవలసిన వారైయున్నారు. మీరు ఏ విధముగా నైతే ఆదరించబడాలని కోరుకుంటున్నారో ఆ రీతిగానే మీ అత్తమామలను ఆదరించండి. మీరు మీ అత్తమామలకు సంబంధించినట్లే మీ పిల్లల సహజీవులు లేదా వారికి కాబోయే భార్య లేదా భర్తతో సంబంధము కలిగియుందురు.

సూచనలు

[1]అత్తమామలతో సమస్యలను తప్పించుకొనుటకు గల ఏకైక మార్గము ఏ బంధువులు సజీవంగా లేనివారని అనగా ఏ తోడులేని వారిని వివాహము చేసుకొనుట – యిది చేయటానికి నీవు యిష్టపడవు. [2]రూతు గ్రంథమును చూడు. [3]నిర్గమాకాండము 2:15–22; 4:18; 18:1–27 చూడు. యిత్రో మోషేను దత్త కుమారునిగా ఆదరించునట్లుగా ఉంది. (సంఖ్యాకాండము 10:29–32ను కూడ చూడు.) మామ అల్లుళ్ళ మధ్యగల ఒత్తిడికి మాదిరిగా ఆదికాండము 29–31లో గల లాబాను మరియు యాకోబు ల

కథను చూడండి. [4]మత్తయి 7:12 ఒక “బంగారు సూత్రముగా” పిలువబడుతుంది. ఇది తరచూ ఈ విధముగా వివరించబడింది, “యితరులు నీ యెడల ఎలా ప్రర్తించాలని కోరుకుంటావొ నీవు కూడ యితరుల యెడల అలా ప్రవర్తించు.” [5]ఈ సూత్రానికి కొంత మినహాయింపు కలదు: తమ తలిదండ్రుల చెడ్డ మాదిరిని చూస్తూన్న పిల్లలు, తమ తలిదండ్రుల యొక్క మార్గమును తిరస్కరించి వారి తలిదండ్రుల కంటే కూడ మరింత దైవికముగా మారవచ్చు (యెహెజ్కేలు 18:5–18 చూడు). [6]గతములో అమెరికాలో ఈ వాస్తవము చాలా ఎక్కువగా ఋజువైనప్పటికిని తమకు తాము వేరుగా జీవించుటపై ఆధునికత ప్రభావము మరియు నూక్లియార్ ఫ్యామిలీ – అనగా అమ్మమ్మ తాతయ్య, లేదా నానమ్మ తాతయ్యతో వేరుగా తలిదండ్రులు మరియు పిల్లలు మాత్రమే కలిగిన కుటుంబమును బట్టి తరచూ ఆ వాస్తవము నిర్లక్ష్యము చేయబడుతుంది. కొన్ని సమాజాలలో నేటికి కూడ నూతనముగా పెండ్లి చేసుకొన్నవారు ఆ వివాహము ద్వారా పెద్దదైన ఇద్దరి కుటుంబాలలో కూడ భాగమనే వాస్తవమును ప్రత్యేకపరచి చూపుచున్నారు. మీ అత్తమామల కుటుంబాలలో భాగమగుటయనే ఆలోచన రూతు తన అత్త నయోమికి చెప్పినప్పుడు రూతు ద్వారా వ్యక్త పరచబడింది. ఆమె చెప్పిన మాటలు ఇలా ఉంటాయి, “నీవు వెళ్లుచోటికే నేను వచ్చెదను, నీవు నివసించుచోటనే నేను నివసించెదను, నీ జనమే నా జనము నీ దేవుడే నా దేవుడు; నీవు మృతిబొందు చోటను నేను మృతిబొందెదను, అక్కడనే పాతిపెట్ట బడెదను” (రూతు 1:16బి, 17ఎ). [7]ఒక విధముగా మీ భాగస్వామికి మీ అమ్మ, మీ నాన్న, పరిణితి చెందని నీ చెల్లి, మరియు బాధ్యతపట్ల నిర్లక్షము చూపు మీ సహోదరునితో! కలిసిపోవుట కష్టమైయుండవచ్చు. ఆ పరిస్థితి కఠినముగా మారేలోపే మీరు బయటవారికి మీ కుటుంబము ఎలా కనబడుతుందో ఆలోచించాలి! [8]ఇది ఎదిగిన పిల్లలకు సహాయము చేయుటను నిషేదించుట లేదు. ఏది ఏమైనప్పటికి సహాయము చేయు తలిదండ్రులు అలాగే సహాయమును పొందు పిల్లలు కూడ తలిదండ్రులు ఆ విధముగా ఎదిగిన పిల్లలకు సహాయపడుట వారిని వారిపై ఆధారపడే విధముగా చేయకుండునట్లు జాగ్రత్తపడవలెను. [9]“తండ్రినైనను తల్లినైనను నా కంటే ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు” (మతయి 10:37ఎ) అని చెప్పినప్పుడు ఇతరులను ప్రేమించేటప్పుడు ఎవర్ని ముందు ఎవర్ని తరువాత అని తెలుపు సోపాన క్రమము కావాలని యేసు తన శిష్యులకు సూచించాడు. “వీరికంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?” అని యేసు పేతురును అడుగుట (యోహాను 21:15బి) చూడు. తరుచూ సువార్తికులు మనము మొదట యేసును ప్రేమించాలని ఇతరులను తరువాత, మిమ్ములను మీరు చివరిగా ప్రేమించుకోవాలని చెప్పుచుంటారు. [10]అత్యవసర పరిస్థితులలో కొన్నింటిని మినహాయిస్తూ ఉండవలెను, ఉదాహరణకు నీవు అత్యవసరముగా రోగియైన తల్లినో తండ్రినో చూడాలని ఉందనుకోండి అప్పుడు కొన్నింటిని మినహాయించాలి.

[11]ఇతరుల పట్ల ఒక క్రైస్తవుడు ఎలా ప్రవర్తించవలెనో అని తెలుపుటకు 1 కొరింథీయులకు 13:4–7 ఒక సూచనగా చూడండి. [12]“ఇతరులకు మేలైనది చేయుట” అనేది క్రైస్తవ ప్రేమ యొక్క నిర్వచనానికి దగ్గరగా ఉంది. [13]అలాగే 1 తిమోతి 5:4, 8, 16. [14]Adapted from H. Norman Wright, *So You're Getting Married* (Ventura, Calif.: Regal Books, 1985), 236-39.